సాక్షి
కర్నూలు
శుక్రవారం । 24 । ఫిబ్రవరి । 2023



శాస్త్రోక్తంగా ఉత్సవాలు

శ్రీరాఘవేంద్రస్వామి గురుభక్తి వైభవోత్సవాలు గురువారం శాస్త్రోక్తంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా రాఘవేంద్రుల అనుగ్రహ ప్రశస్థి అవార్డులు ప్రదానం చేశారు. 10లో▸



.. వైభవం చూద్దాం రారండి!

అహోబిల క్షేత్రంలో శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేడుకల్లో ఉత్సవ మూర్తులకు వాహనసేవలు, పలు అలంకారాలు నిర్వహించనున్నారు. 10లో▸



టీబీ డ్యాం సమాచారం

పూర్తిమట్టం	: 1,633 అడుగులు
ప్రస్తుతం	: 1,607.68
టీఎంసీల సామర్థ్యం	: 105.788
ప్రస్తుతం	: 33.233
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	: 000
ఔట్‌ఫ్లో(క్యూసెక్కులు)	:11,172

'పల్లె'విస్తున్న ప్రగతి

- 'ఉపాధి' నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు
- ఈ ఏడాది ఇప్పటికే రూ.287 కోట్లు లేబర్ బడ్జెట్ వినియోగం
- చురుగ్గా 2,755 ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం
- పండ్లతోటల అభివృద్ధికి ప్రాధాన్యం



ఉపాధి నిధులతో పండించిన దానిమ్మ

కర్నూలు(అగ్రికల్చర్): వలసలు నియంత్రించడం తోపాటు పల్లెల ప్రగతికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తోడ్పడుతోంది. లేబర్ బడ్జెట్ కింద రూ.100 ఖర్చు చేస్తే మెటీరియల్ కింద రూ.66 వెచ్చించి వివిధ రకాల అభివృద్ధి పనులు చేసుకునే అవకాశం ఉంది. మెటీరియల్ కాంపోనెంట్ కిందనే జిల్లాలో గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌లు, బల్క్‌మిల్క్ కూలింగ్..తదితర భవన భవనాల నిర్మాణాలు చేపడుతున్నారు. అలాగే పండ్లతోటల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు లేబర్ బడ్జెట్ కింద రూ.287.28 కోట్లు ఖర్చు చేశారు. దీంతో మెటీరియల్ కింద రూ.189.60 కోట్లతో అభివృద్ధి పనులకు అవకాశం ఏర్పడింది.

అడిగిన వారందరికీ పని

ఈ ఆర్థిక సంవత్సరం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1.71 కోట్ల పనిదినాలు కల్పించాలనేది లక్ష్యం. ఇప్పటి వరకు 1.32 కోట్ల పని దినాలు కల్పించి లేబర్ బడ్జెట్ కింద రూ.287 కోట్లు ఖర్చు చేశారు. కర్నూలు జిల్లాలో 93 లక్షల పనిదినాలకు గాను ఇప్పటి వరకు 73.58 లక్షలు కల్పించి లేబర్ బడ్జెట్ కింద రూ.164.66 కోట్లు ఖర్చు చేశారు. నంద్యాల జిల్లాలో 78 లక్షల పని దినాలకు గాను ఇప్పటి వరకు 57.99 లక్షలు కల్పించి రూ.122.62 కోట్ల లేబర్ బడ్జెట్ ఖర్చు చేశారు. వ్యవసాయ పనులు పూర్తి కావడంతో ఆడిగిన వారందరికీ పనులు కల్పించేందుకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిద్ధంగా ఉంది. కర్నూలు జిల్లాలో 19.42 లక్షలు, నంద్యాల జిల్లాలో 20.01 లక్షల పని దినాలు సిద్ధంగా ఉన్నాయి. ఉపాధిలో గరిష్ట వేతనం రూ.257 ఉండగా, ప్రతి ఒక్కరూ ఈ వేతనం పొందే విధంగా పనులు కల్పిస్తున్నారు. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో ఉపాధి పనులకు 63,500 మంది వరకు కూలీలు హాజరవుతున్నారు. మార్చి నెల చివరి లోపు లేబర్ బడ్జెట్ కింద రూ.100 కోట్లు ఖర్చు చేయడానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

అక్రమాలకు తావు లేకుండా...

గతంలో మస్టర్ వేయడంలో అక్రమాలకు పునాది పడేది. నేడు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా మస్టర్ వేస్తున్నారు. దీనిద్వారా రోజులకు రెండు సార్లు హాజరు వేస్తారు. హాజరును లైవ్ టెలీకాస్ట్ కూడా చేస్తారు. దీంతో మస్టర్‌లో అక్రమాలకు తావు ఉండే అవకాశం లేదు. కూలీలకు వేజ్ పేమెంటు చేయడంలోను పారాదర్శకతకు పెద్దపీట వేస్తున్నారు. జాబ్ కార్డుకు ఆధార్, మొబైల్ నంబరు, బ్యాంకు ఖాతను లింక్ చేస్తున్నారు. ఇలా లింక్ అయిన జాబ్‌కార్డులకే పేమెంటు జరుగుతోంది.

రైతుల స్థిరాస్తి అభివృద్ధి

ఉపాధి నిధులతో మెటీరియల్ కాంపోనెంటు కింద పండ్లతోటల అభివృద్ధి ముమ్మరంగా జరుగుతోంది. పండ్లతోటల అభివృద్ధితో ఉమ్మడి జిల్లాలో 25 వేలమంది చిన్న, సన్న కారు రైతుల జీవన ప్రమాణాలు పెరిగాయి. ఉపాధి హామీ పథకం కింద 2021–22 నాటికే జిల్లాలో 30,968 ఎకరాల్లో పండ్లతోటలు అభివృద్ధి చెందాయి. 2022–23 సంవత్సరంలో కర్నూలు జిల్లాలో 3,000 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 1,568 ఎకరాల్లో పండ్లతోటలు అభివృద్ధి చెందాయి. మరోవైపు 2,755 ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి.

వలసలకు స్వస్తి



ఈ చిత్రంలోని మహిళ పేరు బి. రామాంజనమ్మ. ఆదోని మండలం చిన్న పెండేకల్ గ్రామానికి చెందిన ఉపాధి కూలీ. జాబ్ కార్డు నంబరు 10180. గతంలో బతుకు దెరువు కోసం వలస బాట పట్టేవారు. మూడేళ్లుగా వలస పట్టకుండానే స్థానికంగా ఉపాధి పనులను సద్వినియోగం చేసుకుంటూ రాణిస్తున్నారు. 2022–23 సంవత్సరానికి సంబంధించి 98 రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్నారు. ఈ మహిళకు సగటున రూ.250 నుంచి 256 వరకు లభిస్తోంది.

చీనితోటలో రాణిస్తూ..



తోటలో చీని కాయలు చూపిస్తున్న ఈ రైతు పేరు బి. రామాంజనేయులు. తుగ్గలి గ్రామానికి చెందిన చిన్నకారు రైతు. ఈయనకు 3.60 ఎకరాల భూమి ఉంది. అందులో వేరుశనగ సాగు చేస్తే కలిసి రాలేదు. దీంతో ప్రతి ఏటా బతుకు తెరువు కోసం వలస వెళ్లేవారు. 2019లో ఉపాధి హామీ పథకం నిధులతో పొలంలో చీని మొక్కలను నాటుకున్నారు. దీంతో ఈయన జీవితం మలుపుతిరిగింది. వలసలకు స్వస్తి పలికి చీని తోటను అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి సారించారు. నాడు నష్టాలను మూట కట్టుకుంటే నేడు లాభాల పంట పండించుకుంటున్నాడు.



ఉపాధి నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

సమగ్ర అభివృద్ధి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వలసల నియంత్రణకు విశేషంగా కృషి చేస్తున్నాం. ప్రస్తుతం ఉపాధిపనులకు దాదాపు 65 వేల మంది వరకు వస్తున్నారు. మెటీరియల్ కాంపోనెంటు కింద ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలతో పాటు పండ్లతోటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. దీంతో పల్లెల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతోంది.

– అమరనాథ్‌రెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్

ఉపాధి నిధులతో ఉమ్మడి జిల్లాలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాల వివరాలు..

భవనం పేరు	మంజూరైన పనులు	మంజూరైన నిధులు (రూ. కోట్లలో)
గ్రామ సచివాలయాలు	876	333.78
రైతుభరోసా కేంద్రాలు	845	184.77
వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌లు	634	103.96
డిజిటల్ లైబ్రరీలు	141	22.56
బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాలు	259	43.84




ఉపాధి పనులు నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలో 'ఉపాధి' నిధులతో అభివృద్ధి చెందిన పండ్లతోటల వివరాలు..

పండ్లతోటలు	అభివృద్ధి (ఎకరాల్లో)
మామిడి	10,480
చీని	9,705.28
జామ	3,696.49
కొబ్బరి	2,042.48
సపోట	1,929.25
నిమ్మ	2,145.05
ఇతర పండ్ల, పూల తోటలు	969.54
మొత్తం	30,968.09

న్యూస్‌రీల్

ఆశాజనకంగా ధాన్యం ధర



హొళగుంద: ఈ ఏడాది మార్కెట్‌లో ధాన్యం ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గతేడాది సోనామసూరి రకం క్వింటా ధర రూ.1,800 వరకు పలుకగా, ప్రస్తుతం రూ.2,700కు పైగా ధర లభిస్తోంది. కొందరు రైతులు వడ్లను బియ్యంగా మార్చి మార్కెట్లో అమ్ముకుంటున్నారు. గతేడాది క్వింటా బియ్యం ధర రూ.3,600 వరకు ఉండగా నేడు రూ.4,200 నుంచి రూ.4,400 వరకు పలుకుతోంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో భారీ వర్షాలతో ఎల్లెల్సీ వంతెన దెబ్బతిని పంట చివరి దశలో నీటి తడులు సక్రమంగా అందలేని, అలాగే తెగుళ్ల సోకి దిగుబడులు తగ్గడంతో ధరలు పెరిగాయని రైతులు చెబుతున్నారు.

పెట్రోల్ బంకులపై ఫిర్యాదులకు 1967



పెట్రోల్ బంకుల తనిఖీలపై తహసీల్దార్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆదోని రూరల్: పెట్రోల్ బంకులపై ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేసి తెలపాలని జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజారఘువీర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. గురువారం ఆదోని డివిజన్‌లోని తహసీల్దార్లకు పెట్రోల్ బంకుల తనిఖీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 140 పెట్రోల్ బంకులు ఉన్నాయని, ఇప్పటి వరకు 25 పెట్రోల్ బంకులను తనిఖీలు చేశామన్నారు. ఆదోనిలోని లక్ష్మీ చెన్నకేశవ పెట్రోల్ బంకులో మరుగుదొడ్లు, తాగునీరు, ఉచిత గాలి సదుపాయం లేనందున రూ.10 వేలు జరిమానా విధించామన్నారు.

26లోగా రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

కర్నూలు(అగ్రికల్చర్): పంటల బీమా, మద్దతు ధరతో పంటలను అమ్ముకోవడం, ఇతర పథకాలకు అర్హత పొందాలంటే ఈ-క్రాప్‌లో నమోదు చేసిన పంటలను ధ్రువీకరిస్తూ ఈ నెల 26లోపు ఈ-కేవైసీ(బయోమెట్రిక్ వేలిముద్ర) తప్పనిసరిగా వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సంబంధిత రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి ఈ-క్రాప్‌లో నమోదు చేసిన పంటల వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న రైతుల జాబితాను మాత్రమే ఈ నెల 27వ తేదీ నుంచి సోషల్ ఆడిట్‌కు రైతుభరోసా కేంద్రాల్లో ఉంచుతామన్నారు.


హుండీ ఆదాయం రూ. 45 లక్షలు



కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

గూడూరు రూరల్: కె.నాగలాపురంలోని శ్రీ సుంకులాపరమేశ్వరీదేవి ఆలయంలో హుండీ కానుకల లెక్కింపును రెండో రోజు గురువారం కూడా అధికారులు నిర్వహించారు. మొదటి రోజు రూ. 25 లక్షలు, రెండో రోజున రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 45 లక్షల ఆదాయం దేవాలయానికి వచ్చినట్లు ఈఓ దినేష్ తెలిపారు. భక్తులు సమర్పించిన నగదుతో పాటు బంగారం 8 గ్రాములు, వెండి ఒక కిలో 630 గ్రాములు వచ్చిందన్నారు. సొమ్మును, బంగారాన్ని ఇండియన్ బ్యాంకులో డిపాజిట్ చేశామని ఈఓ తెలిపారు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్‌గా ఎం.ఎం.నాయక్



నాయక్‌తో సమావేశమైన కలెక్టర్, జేసీ

కర్నూలు(సెంట్రల్): కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం.ఎం.నాయక్ నియమితులయ్యారు. గురువారం కర్నూలులోని రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహం చేరుకున్న ఆయనను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎన్నికల రిటరిన్గ్ అధికారి, జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

'స్థానిక' ఎమ్మెల్సీకి నాలుగు నామినేషన్లు

- వైఎస్సార్‌సీపీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ మధుసూదన్
- స్వతంత్ర అభ్యర్థుల ముసుగులో మరో ముగ్గురు టీడీపీ సర్పంచ్‌ల నామినేషన్
- నేడు స్క్రూటీని, 27వ తేదీ వరకు విత్‌డ్రాకు అవకాశం

కర్నూలు(సెంట్రల్): ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి నాలుగు నామినేషన్‌లు దాఖలయ్యాయి. చివరి రోజైన గురువారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డికి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున బోయ సామాజికి వర్గానికి చెందిన డాక్టర్ ఏ.మధుసూదన్ నామినేషన్‌ను దాఖలు చేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థుల ముసుగులో ముగ్గురు టీడీపీ సర్పంచ్‌లు నామినేషన్లు వేశారు. ఇందులో ఓర్వకల్లు మండలం గుట్టపాడు సర్పంచ్ ఎస్.మోహన్‌రెడ్డి, బేతంచెర్ల మండలం అంబాపురం సర్పంచ్ కుమ్మరి శ్రీనివాసులు, ఆళ్లగడ్డ మండలం మోత్కుపల్లి సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బరిలో నిలవడానికి కనీస మద్దతు లేకున్నా టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి ప్రోద్బలంతో వీరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు.

నేడు స్క్రూటినీ.. 27వరకు విత్‌డ్రాకు అవకాశం

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల స్క్రూటీని శుక్రవారం నిర్వహిస్తారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయమైన జేసీ చాంబరులో ఇందుకోసం ఏర్పాట్లు చేశారు. నామినేషన్లు నిబంధనలు మేరకు ఉన్నాయా? సమర్పించాల్సిన పత్రాలు, చెల్లించాల్సిన ఫీజులపై పరిశీలన చేస్తారు. నిబంధ నల మేరకు నామినేషన్ పత్రాలు లేకపోతే రిటర్నింగ్ అధికారి తిరస్కరించే అవకాశం ఉంటుంది. నామినేషన్ల విత్‌డ్రాకు ఈనెల 27వ తేదీ వరకు గడువు ఉంది.

'గోరుముద్ద'తో విద్యార్థులకు పౌష్టికాహారం

- రాగిజావాపై మాక్‌డ్రిల్‌లో ఎండీఎం ఏడీ శామ్యూల్‌పాల్

సి.బెళగల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోందని మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) ఏడీ శామ్యూల్‌పాల్ అన్నారు. గురువారం సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామ రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలలో రాగిజావాపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2వ తేదీ నుంచి గోరుముద్ద పథకంలో బెల్లం, రాగితో తయారు చేసిన జావను ప్రతి మంగళ, గురు, శనివారాల్లో విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, వసతి దీవెన తదితర పథకాలకు పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హెచ్‌ఎం కిష్టన్న, మేయిన్, స్పెషల్ ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు మునిస్వామి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



రాగిజావాను అందజేస్తున్న శామ్యూల్‌పాల్

బీసీలకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం

- 60 శాతం పదవులిచ్చిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ
- 'స్థానిక' ఎమ్మెల్సీ అభ్యర్థి మధుసూదన్



వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి నామినేషన్ వేసేందుకు వెళ్తున్న మధుసూదన్

కర్నూలు(రాజ్‌విహార్): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బీసీలకు పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ అలంపూరు మధుసూదన్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలకు గుర్తింపు కల్పించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. నామినేటెట్ పోస్టులతో పాటు స్థానిక సంస్థల పదవుల్లో 60 శాతం బీసీలకు ఇచ్చిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని, దీంతో బీసీల జీవితాల్లో మార్పులు వచ్చాయన్నారు. అనంతరం పార్టీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు బీవై రామయ్య, కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్ నిర్ణయాలతో అణగారిన వర్గాల ప్రజలు అభివృద్ధి వైపు పయనిస్తున్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు బీసీలను కరివేపాకులా వాడుకున్నారని విమర్శించారు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వాళ్లకు పార్టీలో ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, తొగురు ఆర్థర్, డాక్టర్ సుధాకర్, పార్టీ నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, రాష్ట్ర లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రగౌడ్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు బెల్లం మహేశ్వరరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, పార్టీ నేతలు రాజా విష్ణువర్ధన్‌రెడ్డి, సీహెచ్ మద్దయ్య, ఆది మోహన్‌రెడ్డి, ధనుంజయ ఆచారి, జిలానీ బాషా, సత్యం యాదవ్, యూనుస్ బాషా, లక్ష్మీకాంతయ్య, పార్టీ ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న మధుసూదన్.చిత్రంలో మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

పదోన్నతుల నుంచి మినహాయింపు కోరితే చర్యలు

కర్నూలు సిటీ: పదోన్నతుల నుంచి మినహాయింపు కోరే సెకండరీ గ్రేడ్ టీచర్లపై చర్యలు తీసుకుంటామని డీఈఓ వెంకట రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్స్‌గా సేవలు అందించేందుకు పాఠశాలను ఎంపిక చేసుకుని, తర్వాత తమకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కొంత మంది టీచర్లు విముఖత చూపుతూ వినతి పత్రాలు సమర్పించారన్నారు. ఇలాంటి వారందరు ఈ విద్యా సంవత్సరం వరకు వారు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేసేందుకు అంగీకరించి ఎంచుకున్న స్కూల్‌లోనే పని చేయాలని పేర్కొన్నారు. మినహాయింపు ఇవ్వాలని రాజకీయ నేతల ద్వారా, బయటి వ్యక్తుల ద్వారా ఒత్తిడి చేస్తే ఏపీ సివిల్ సర్వీస్(ప్రవర్తన) రూల్స్ 1964లోని రూల్ 24 ప్రకారం, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ అసిస్టెంట్‌గా పని చేసేందుకు అంగీకరించి, ఆ తరువాత మినహాయింపు కోరుతూ వారి పూర్వపు స్కూల్(ఎస్‌జీటీగా పని చేస్తున్న స్కూల్) లోనే విధులు నిర్వహిస్తున్నా, అంగీకారం తెలిపిన టీచర్లను ప్రధానోపాధ్యాయులు రిలీవ్ చేయకుండా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

తప్పుడు వార్తలపై వైఎస్సార్‌సీపీ ఆగ్రహం

- కలెక్టరేట్ ఎదుట ఈనాడు ప్రతుల దహనం
- చంద్రబాబుకు చెంచాగిరి కోసం విలువలు దిగజార్చుకోవడం అవివేకం
- వెంటనే రామోజీ రావు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీపై తప్పుడు వార్తలు ప్రచురించడం మానుకోవాలి
- ఎమ్మెల్యేలు కాటసాని, హాఫీజ్‌ఖాన్, మేయర్ బీవై రామయ్య

కర్నూలు(సెంట్రల్): ప్రభుత్వం, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న ఈనాడు దిన పత్రికపై వైఎస్‌ఆర్‌సీపీ నేతలు ఆగ్ర హం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చెంచాగిరి చేయడం కోసం అసత్య ఆరోపణలు, నిరాధారణ వార్తలు రాయడం మానుకోవాలని హితవు పలికారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హాఫీజ్‌ఖాన్, మేయర్ బీవై రామయ్య ఆధ్వర్యంలో ఈనాడు దినపత్రిక ప్రతులను దహనం చేశారు. ఆ పత్రిక యజమాని రామోజీరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈనాడు దినపత్రిక చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయ డం కోసం తన విలువలను దిగజార్చుకోవడం అవివేకమన్నారు. ప్రజా ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు, అసత్యాలతో నిత్యం వార్తలు రాయ డం దారుణమన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలహీన పరచేలా బూటకపు వార్తలు రాయడం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకే పత్రికను నడపడం ఘోరమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వంపై దుర్బుద్ధితో తప్పుడు కథనాలు రాస్తూ ప్రజల్లో అలజడి సృష్టించే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య మాట్లాడుతూ.. ఇటీవల గన్నవరంలో జరిగిన సంఘటనకు సంబంధించి పాత ఫొటోలు ప్రచురించి చేయని దాడిని చేసినట్లు చెప్పడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. జరగని సంఘటనను జరిగినట్లు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా చేయడం దారుణమన్నారు. వెంటనే రా మోజీ రావు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు చెరుకులపాడు ప్రదీప్‌కుమార్ రెడ్డి, కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, సీహెచ్ మద్దయ్య, నవీన్, రైల్వే ప్రసాద్, ఆదిమోహన్‌రెడ్డి, ధనుంజయాచారి, ఆసిఫ్, రాజేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పెల్లుబికిన ఆగ్రహ జ్వాలలు

తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న ఈనాడు దినపత్రికపై జిల్లా అంతటా ఆగ్రహ జ్వాలలు పెల్లుబికాయి. వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఈనాడు పేపర్లను దహనం చేశారు. పత్తికొండలో పార్టీ కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్డు వరకు ర్యాలీగా వచ్చారు. ఈనాడు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పత్రిక ప్రతులను దహనం చేశారు. నిరాధార వార్తలను ప్రచురించడం మానకపోతే ఈనాడుకు తగిన బుద్ధి చెబుతామని ఆలూరులో నేతలు హెచ్చరించారు. ఎమ్మిగనూరులో ఈనాడు దినపత్రిక ప్రతులను తగులబెట్టారు. మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. కర్నూలులోని కోడుమూరు నియోజకవర్గ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే డాక్టర్ జె. సుధాకర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆదోనిలోని ఎమ్మిగనూరు రోడ్డు సర్కిల్ ఈనాడు పత్రికకు వ్యతిరేకంగా వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.



కర్నూలులో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ముగ్గురికి ఏఎస్ఐలుగా పదోన్నతి

కర్నూలు: జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి కల్పించి స్థానాలు కేటాయిస్తూ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హాలహర్వి పీఎస్‌లో పనిచేస్తున్న కె.వి.ఫణిరాజును మద్దికెరకు, మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జి.వి.చలపతిని పెద్ద కడుబూరుకు, ఇంటెలిజెన్స్ విభాగంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న చంద్రకు పదోన్నతి కల్పించి ఇస్వి పీఎస్‌కు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వివాహిత ఆత్మహత్య



మృతి చెందిన కళావతి

ఆళ్లగడ్డ : భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆర్ క్రిష్టాపురంలో గురువారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాల మేరకు.. బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామానికి చెందిన కళావతిని సంవత్సరం కిందట క్రిష్టాపురం గ్రామానికి చెందిన కుమార్‌కు ఇచ్చి వివాహం చేశారు.పెళ్లి అయినప్పటి నుంచి కుమార్ భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తుండేవాడు. బుధవారం రాత్రి వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో మనస్తాపం చెందిన కళావతి ఇంట్లోనే ఉరేసుకుని మృతి చెందింది. సమాచారం మే రకు పోలీసులు గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఫిర్యాదు మేరకు భర్త కుమార్‌తో పాటు అత్త రమణమ్మ, మామ బాలయ్య, బావ జనార్దన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సాంకేతిక పోలీస్ ఫోర్స్ తయారీ లక్ష్యం

● ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కర్నూలు: సాంకేతిక పోలీస్ ఫోర్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసుశాఖలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. రాబోయే కాలంలో టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేందుకు శిక్షణ ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కర్నూలు శివారులోని జగన్నాథ గట్టుపై ఉన్న పోలీసు శిక్షణ కేంద్రంలో గురువారం పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మాట్లాడుతూ ట్రైనింగ్ అండ్ యాక్టివిటీస్ ఫర్ టెక్నాలజీ అడాప్షన్ (టాటా) ప్రాజెక్టు ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించడానికి పోలీసులకు సాంకేతిక శిక్షణ ఇస్తున్నామన్నారు.డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలకు సాంకేతికతపై నిరంతరాయంగా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాంకేతికతపై పట్టు సాధిస్తే పోలీస్‌స్టేషన్‌లో సంవత్సరాలుగా పేరుకుపోయిన పెండింగ్ కేసులను పరిష్కరించడం సులువవుతుందన్నారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో వారం రోజులు, పోలీస్‌స్టేషన్‌లో ఫీల్డ్ శిక్షణ రెండు వారాల పాటు ఉంటుందన్నారు. జూన్ 2023 నాటికి సాంకేతికను ఉపయోగించడంలో వంద శాతం శిక్షణ పొందిన పోలీసులుగా తీర్చిదిద్దడమే 'టాటా' ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ వెంకటాద్రి, డీటీసీ సీఐ శివశంకర్, సైబర్ ల్యాబ్ ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపుర నిర్మాణానికి రూ.లక్ష విరాళం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో రాజగోపుర నిర్మాణానికి ఆదోనికి చెదిన కంపాటి మహేశ్వరి, సుదర్శన్‌రెడ్డి దంపతులు గురువారం రూ. లక్ష విరాళం అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, విరాళ బాండును అందజేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, అర్చకుడు శివపుత్ర స్వామి పాల్గొన్నారు.



దాతలకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

● వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

కర్నూలు(సెంట్రల్): అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలు, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను పూర్తి చేసేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 2 నుంచి జగనన్న గోరుముద్దలో బెల్లం, రాగితో తయారు చేసిన జావను ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఇచ్చేందుకు మెనూలో మార్పులు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనతతో బాధపడే బాలింతలు, గర్భవతుల వివరాలు ఏఎన్ఎల ద్వారా సర్వే చేయించాలన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి.కోటేశ్వరరావు సీపీఓ అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై హత్యాయత్నం

● ఇంటి రస్తా కోసం బంధువులు కత్తులతో దాడి



దాడిలో తీవ్రంగా గాయపడిన నారాయణస్వామి

కొలిమిగుండ్ల: గొర్విమానుపల్లె ఎస్సీ కాలనీకి చెందిన నారాయణస్వామిపై హత్యాయత్నం జరిగింది. కోవెలకుంట్ల సీఐ నారాయణరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్యాయత్నానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన తెలిపిన వివరా ల మేరకు.. నారాయణస్వామి, ప్రసాద్‌ల మధ్య కొద్ది రోజులు గా ఇంటి వద్ద రస్తా వివాదం ఉంది. అనంతపురం జిల్లా అయ్య వారిపల్లె సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో టిప్పర్ డ్రైవర్‌గా పని చేసున్న నారాయణస్వామి నైట్ డ్యూటీ చేసి గురువారం ఉద యం బైక్‌పై సొంతూరుకు బయలు దేరాడు. తుమ్మలపెంట సుంకులమ్మ ఆలయం సమీపం వద్దకు చేరుకోగానే అప్పటికే అక్కడ మాటు వేసిన కొందరు కత్తులతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబీకులు బెంగళూరుకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. నారాయణస్వామి భార్య సురేఖ ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన ప్రసాద్, శేఖర్, శివరాముడు, శివమద్దిలేటి, రాముడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మద్దతు ధరతో జొన్నల కొనుగోలు

కర్నూలు(సెంట్రల్): జొన్నలకు ప్రభుత్వం రూ. 2,970 మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరతో రైతు భరోసా కేంద్రాల(ఆర్‌బీకేల) ద్వారా కొనుగోలు చేస్తామని జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆర్‌బీకేలను సంప్రదించి తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. సేకరించిన జొన్నలకు ఎప్పటికప్పుడే డబ్బులు ఇస్తామని, ఖాళీ సంచులు, హమాలీ కూలీలు, తరలింపు రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఈ క్రాప్, ఈకేవైసీ చేసుకున్న రైతుల నుంచే అమ్మకాలు చేస్తామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన జొన్నలను ప్రజా పంపిణీ ద్వారా సబ్సిడీతో వినియోగదారులకు పంపిణీ చేస్తామని ఆయన వివరించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించండి

● రీజినల్ కో-ఆర్డినేటర్ చక్రాల చంద్రశేఖర్ సూచన

కర్నూలు(అగ్రికల్చర్):రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేయి ంచాలని రీజినల్ కో-ఆర్డినేటర్ చక్రాల చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మద్దూరునగర్‌లోని ప్రకృతి వ్యవసా యం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టాల్సిన అవసరంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.పురుగు మందు లు, రసాయన ఎరువులను అడ్డగోలు గా వాడుతుండటం వల్ల అనేక అనర్థాలను, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

5న అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు

కర్నూలు(రాజ్‌విహార్): గిరి ప్రదక్షిణ దీపోత్సవం సందర్భంగా తమిళనాడులోని అరుణాచల క్షేత్రం దర్శనానికి మార్చి 5న సూపర్ లగ్జరీ (హైటెక్) ప్రత్యేక బస్సు (సర్వీస్ నంబర్-93999) నడపనున్నట్లు కర్నూలు-2డిపో మేనేజరు సర్దార్ హుసేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం కర్నూలు నుంచి సాయంత్రం 6గంటలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి, అరుణాచలంకు మరుసటి రోజు తెల్లవారు జామున 4:30గంటలకు చేరుకుంటుందన్నారు. గిరి ప్రదక్షిణ, అరుణాచలేశ్వర స్వామి దర్శనం, దీపోత్సవం అనంతరం అదే రోజు సాయంత్రం 4గంటలకు బయలుదేరి, 7వ తేదీ ఉదయం 6గంటలకు బస్సు కర్నూలుకు చేరుకుంటుందని వెల్లడించారు. రాక, పోకలకు బస్సు చార్జీ రూ.2వేలు కాగా.. రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు. వివరాలకు అసిస్టెంట్ మేనేజర్‌ను 7382871131, 9959225794 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్లక్ష్యాన్ని సహించం

● ఐసీడీఎస్ పీడీ కేఎల్ఆర్‌కే కుమారి

కృష్ణగిరి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ కేఎల్ఆర్‌కే కుమారి హెచ్చరించారు. మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2ను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాలుగు రోజుల క్రితం ఈ కేంద్రంలో చదివే చిన్నారి ఉప్పరి సూరి(5) అంగన్‌వాడీ కార్యకర్త సావిత్రి నిర్లక్ష్యంతో బావిలో పడి మృతి చెందిన ఘటనపై విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ కేంద్రంలోని చిన్నారులను ఈ నెల 20న మధ్యాహ్నమే ఇంటికి పంపేయడంతో ఈ ఘటన జరిగినట్లు గుర్తించామన్నారు. అనంతరం బాలుడు మృతి చెందిన బావి దగ్గరకు వెళ్లి పరిశీలించి, మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యకర్తపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈమె వెంట గ్రామ సర్పంచ్ రాజేశ్వరగౌడ్, డోన్ సీడీపీఓ శంషాద్‌బేగం, ఏసీడీపీఓ లూక, సూపర్‌వైజర్ తిప్పమ్మ ఉన్నారు.



చిట్యాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీడీ కేఎల్ఆర్‌కే కుమారి

పొదుపు మహిళలకు విరివిగా రుణాలు

ఆదోని రూరల్: పొదుపు మహిళలకు బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేయాలని డీఆర్డీఏ-వైకేపీ పీడీ వెంకటసుబ్బయ్య కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బ్యాంకర్స్ సమన్వయ కమిటీ సమావేశం (జేఎంఎల్‌బీసీ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు పొదుపు గ్రూపులోని మహిళలకు రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు రుణం అందించాలన్నారు. ఇందులో లబ్ధిదారుడి వాటా పది శాతం ఉంటుందని, 90 శాతం బ్యాంకు చెల్లించాలన్నారు. లబ్ధిదారులకు 35 వాతం సబ్సిడీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటనారాయణ వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

यूनियन बैंक Union Bank of India — ఎమ్మిగనూరు (eAB) బ్రాంచి
ఫోన్: 08512-255010
ubin0806528@unionbankofindia.bank

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు) (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.28 మార్చి 2023, మ॥ 03.00 గం॥ ల నుండి మ॥ 04.00 గం॥ ల వరకు విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు బకాయిపడిన మొత్తం (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు)లకు ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అకౌంట్ యొక్క పేరు, ఋణగ్రహీతలు, హామీదారులు మొ॥

1) **ఋణగ్రహీత: మెస్సర్స్ అంబికా టెక్స్‌టైల్స్, యజమాని: శ్రీ దినేష్‌కుమార్ మంగిలాల్,** డి.నెం.1/1190, గీతామందిర్ ఎదురు, ఎమ్మిగనూరు-518360. 2) **యజమాని: శ్రీ దినేష్‌కుమార్ మంగిలాల్, తండ్రి: యమ్.నాగరాజు,** డి.నెం.1/1925, గాంధీనగర్, ఎమ్మిగనూరు, కర్నూలు-518360. 3) **హామీదారు: శ్రీమతి వానంతిబాయ్, భర్త: మంగిలాల్,** డి.నెం.1/1925, గాంధీనగర్, ఎమ్మిగనూరు, కర్నూలు-518360. 4) **హామీదారు: యల్.అనిత, భర్త: ఆర్.లలిత్‌కుమార్,** డి.నెం.00/322, మాచిని వీధి, ఎమ్మిగనూరు, కర్నూలు-518360

ఆస్తుల వివరములు	రిజర్వ్‌ధర/ధరావత్తు/ అకౌంట్ నెం/IFC
"ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎమ్మిగనూరు, ఇందిరానగర్, అయ్యప్పస్వామి టెంపుల్ దగ్గర, యల్‌పి.నెం.54/98, సర్వే నెం.472, 484/ఏ.బి నందు **శ్రీమతి వానంతి బాయ్‌కి చెందిన** 833.33 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.90, 91 రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.86, 87; **పడమర :** రోడ్డు; **ఉత్తరం :** సర్వే నెం.489; **దక్షిణం :** ప్లాట్ నెం.89.	రిజర్వ్‌ధర : రూ.66,67,000/- (అక్షరాల అరవై ఆరు లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.6,66,700/- బిడ్ పెంపుదల : రూ.65,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680

చెల్లించవలసిన బకాయి : రూ.10,05,240/- (అక్షరాల పది లక్షల ఐదు వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27-03-2023 సా॥ 5.00 గం॥ల వరకు

విముక్తి హక్కు అక్నాలెడ్జ్‌మెంట్ / పేపర్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఉంటుంది

ఇ-వేలం యొక్క తేది మరియు సమయం : 28-03-2023 మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
వేలం చివరి 10 నిమిషాల్లో బిడ్ చేసిన ప్రతీసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ చేయబడిన లింక్, www.unionbankofindia.co.in మరియు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ : www.mstcecommerce.com ను చూడగలరు.
పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం గురించి ఋణగ్రహీత/లు మరియు సదరు లోన్ ఋణం యొక్క హామీదారుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 u/r 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది: 22.02.2023, ప్రదేశము: కర్నూలు — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India — నంద్యాల బ్రాంచ్-803791
3-282, బైర్మాల్ స్ట్రీట్, నంద్యాల, కర్నూలు జిల్లా, ఫోన్: 08514-242933
ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు) (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.28 మార్చి 2023, మ॥ 03.00 గం॥ ల నుండి మ॥ 04.00 గం॥ ల వరకు విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు బకాయిపడిన మొత్తం (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు)లకు ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అకౌంట్ యొక్క పేరు, ఋణగ్రహీతలు, హామీదారులు మొ॥

ఋణగ్రహీత: శ్రీమతి అల్ల రుక్మిణమ్మ, భర్త: శ్రీ అల్ల వెంకటసుబ్బారెడ్డి, ఇంటి నెం.28/772, ఎ2-5, యస్‌బిఐ కాలనీ, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518501.

ఆస్తుల వివరములు	రిజర్వ్‌ధర/ధరావత్తు/ అకౌంట్ నెం/IFC
"ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" 1) నంద్యాల జిల్లా (పూర్వము కర్నూలు జిల్లా), ఆళ్ళగడ్డ గ్రామము, మండలం, డోర్ నెం.1-2-4222/9, సర్వే నెం.58/2 పైకి – య॥ 0.04 సెం॥, సర్వే నెం.59 – య॥ 0.60 సెం॥, సర్వే నెం.60 పైకి – య॥ 2.06 సెం॥, **మొత్తం విస్తీర్ణం: య॥ 2.70 సెం॥** విస్తీర్ణము గల స్థలము మరియు భవనము (ఎవి కళ్యాణ మండపము)నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** రుక్మిణమ్మ యొక్క స్థలము; **పడమర :** రోడ్డు; **ఉత్తరం :** నొస్సం గోవిందరెడ్డి యొక్క స్థలము; **దక్షిణం :** అల్ల వెంకట సుబ్బారెడ్డి యొక్క స్థలము.	రిజర్వ్‌ధర : రూ.847.50 లక్షలు (అక్షరాల ఎనిమిది కోట్ల నలభై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.84,75,000/- బిడ్ పెంపుదల : రూ.8,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680

2) నంద్యాల జిల్లా (పూర్వము కర్నూలు జిల్లా), ఆళ్ళగడ్డ గ్రామము, మండలం, డోర్ నెం.1-2-4222/9, సర్వే నెం.58/2 పైకి – య॥ 0.04 సెం॥, సర్వే నెం.59 – య॥ 0.60 సెం॥, సర్వే నెం.60 పైకి – య॥ 2.06 సెం॥, **మొత్తం విస్తీర్ణం: య॥ 2.70 సెం॥** విస్తీర్ణము గల స్థలము మరియు భవనము (ఎవి కళ్యాణ మండపము)నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** రుక్మిణమ్మ యొక్క స్థలము; **పడమర :** రోడ్డు; **ఉత్తరం :** రుక్మిణమ్మ యొక్క స్థలము; **దక్షిణం :** రుక్మిణమ్మ యొక్క స్థలము.

చెల్లించవలసిన బకాయి : రూ.2,21,41,925.98/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఒక్క లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27-03-2023 సా॥ 5.00 గం॥ల వరకు

విముక్తి హక్కు అక్నాలెడ్జ్‌మెంట్ / పేపర్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఉంటుంది

ఇ-వేలం యొక్క తేది మరియు సమయం : 28-03-2023 మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
వేలం చివరి 10 నిమిషాల్లో బిడ్ చేసిన ప్రతీసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ చేయబడిన లింక్, www.unionbankofindia.co.in మరియు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ : www.mstcecommerce.com ను చూడగలరు.
పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం గురించి ఋణగ్రహీత/లు మరియు సదరు లోన్ ఋణం యొక్క హామీదారుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 u/r 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది: 22.02.2023, ప్రదేశము: నంద్యాల — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India — 00201-ఆళ్ళగడ్డ బ్రాంచ్
✆ 08519-222050
bm0020@unionbankofindia.com

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు) (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.28 మార్చి 2023, మ॥ 03.00 గం॥ ల నుండి మ॥ 04.00 గం॥ ల వరకు విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు బకాయిపడిన మొత్తం (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు)లకు ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అకౌంట్ యొక్క పేరు, ఋణగ్రహీతలు, హామీదారులు మొ॥

అకౌంట్: శ్రీ అల్ల చంద్రమోహన్‌రెడ్డి, (00203110000973). ఋణగ్రహీత: శ్రీ అల్ల చంద్రమోహన్‌రెడ్డి, తండ్రి: అల్ల మౌలాలి రెడ్డి, ఇంటి నెం.5-8-2, పాతూరు వీధి, ఆళ్ళగడ్డ-518543, కర్నూలు జిల్లా. **సహహామీదారు: శ్రీ శీలం సుబ్బారాయుడు, తండ్రి: శీలం పెద్ద సుబ్బారాయుడు,** ఇంటి నెం.5-7-8, పాతూరు వీధి, ఆళ్ళగడ్డ-518543, కర్నూలు జిల్లా.

ఆస్తుల వివరములు	రిజర్వ్‌ధర/ధరావత్తు/ అకౌంట్ నెం/IFC
"ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మునిసిపాలిటీ, పాత బస్టాండ్ దగ్గర, లక్ష్మీపురం రోడ్డు, లక్ష్మీ ప్రసన్న థియేటర్ దగ్గర, 1వ బ్లాక్, 1వ వార్డు, సర్వే నెం. 120/ఏ నందు **శ్రీ అల్ల చంద్రమోహన్‌రెడ్డికి చెందిన య॥ 14.13 సెంట్లు** విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** రాస్తా; **పడమర:** ఏ.వరాలిరెడ్డి యొక్క ఖాళీస్థలము; **ఉత్తరం :** లక్ష్మీపురం రోడ్డు; **దక్షిణం:** కాలువ.	రిజర్వ్‌ధర : రూ.49,59,000/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.4,96,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/- IFSC కోడ్ : UBIN0800201 అకౌంట్ నెం. : 00201101000008

చెల్లించవలసిన బకాయి : రూ.16,48,127.93/- (అక్షరాల పదహారు లక్షల నలభై ఎనిమిది వేల నూట ఇరవై ఏడు రూపాయలు మరియు తొంభై మూడు పైసలు మాత్రమే)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27-03-2023 సా॥ 5.00 గం॥ల వరకు

విముక్తి హక్కు అక్నాలెడ్జ్‌మెంట్ / పేపర్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఉంటుంది

ఇ-వేలం యొక్క తేది మరియు సమయం : 28-03-2023 మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
వేలం చివరి 10 నిమిషాల్లో బిడ్ చేసిన ప్రతీసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ చేయబడిన లింక్, www.unionbankofindia.co.in మరియు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ : www.mstcecommerce.com ను చూడగలరు.
పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం గురించి ఋణగ్రహీత/లు మరియు సదరు లోన్ ఋణం యొక్క హామీదారుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 u/r 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది: 21.02.2023, ప్రదేశము: ఆళ్ళగడ్డ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నంద్యాల బ్రాంచ్ - 803791
3-282, బైర్‌మల్ స్ట్రీట్, నంద్యాల 518502.
ఫోన్‌నెం. 08514-242933, ఇ-మెయిల్: ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని ఇంతకు ముందరి ఆంధ్రా బ్యాంక్ మరియు ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేయబడినది. అది ఋణగ్రహీత, గ్యారంటార్ మరియు కో-ఆబ్లిగెంట్‌లు ఇంతకు ముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి ఉన్న మొత్తం (పట్టికలో పేర్కొన్నవి) రాబట్టుకొనేందుకు **28 మార్చి 2023న 15.00 గంటల నుండి 16.00 గంటల వరకు "ఎక్కడ ఎలా ఉన్నది" "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు అక్కడ ఏముంటే అదే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు గ్యారంటార్(ల)కు (వివరాలు పట్టికలో పేర్కొనబడినవి) ఇందుమూలంగా తెలియచేయబడినది. రిజర్వు ధర మరియు బయానా దిగువ పట్టికలో పేర్కొన్న విధంగా ఉంటాయి.

అకౌంట్/ ఋణగ్రహీత/లు, గ్యారంటార్/లు మొ॥ వారి పేర్లు

M/s జగత్ మిల్క్ డెయిరీ,
చిరునామా: సర్వే నెం. 66/1, కందుకూరు రోడ్, ఆళ్ళగడ్డ – 518543.
1. Ms. భూమా అఖిలప్రియ (మేనేజింగ్ పార్ట్‌నర్) తండ్రి భూమా నాగిరెడ్డి (లేట్) ఇ.నెం. 8-1-65, టి.బి.రోడ్, ఆళ్ళగడ్డ – 518543.
2. శ్రీ భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి (పార్ట్‌నర్) తండ్రి భూమా నాగిరెడ్డి (లేట్) ఇ.నెం. 8-1-65, టి.బి.రోడ్, ఆళ్ళగడ్డ – 518543.
3. శ్రీ భూమా బ్రహ్మానందరెడ్డి (గ్యారంటార్) తండ్రి బి.శేఖర్ రెడ్డి, ప్లాట్ నెం. 38, డి.నం. 29/338-హెచ్‌5-1, సర్వే నెం. 661/8ఎఫ్, తులసి వనం, సరస్వతి నగర్, నంద్యాల – 518501.
4. Ms. భూమా శివలక్ష్మమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని) భర్త భూమా వీర భాస్కర్‌రెడ్డి, ఇ.నెం. 1-5-98, లింగమయ్య స్ట్రీట్, ఆళ్ళగడ్డ – 518543.
5. భూమా నారాయణమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని) భర్త భూమా వీర శేఖర్‌రెడ్డి (లేట్) ఇ.నెం. 1-8-19, మెయిన్ రోడ్, ఆళ్ళగడ్డ – 518543.
6. Ms. కాటసాని జయమ్మ (గ్యారంటార్) భర్త కాటసాని రామిరెడ్డి, ఇ.నం. 9 115, ముత్యమయ్య స్ట్రీట్, బనగానపల్లె.
7. Ms. శీలం పద్మావతమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని) భర్త ఎస్.నర్సింహారెడ్డి, లింగమయ్య స్ట్రీట్, ఆళ్ళగడ్డ – 518543.
8. భూమా నాగమౌనిక రెడ్డి (బి.వి.నాగిరెడ్డి & బి.శోభారాణి యొక్క న్యాయవారసురాలు) తండ్రి భూమా నాగిరెడ్డి (లేట్) ఇ.నం. 8-1-65, టి.బి.రోడ్, ఆళ్ళగడ్డ – 518543.
9. భూమా లక్ష్మీదేవమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని) భర్త బి.వి.ప్రతాప్ రెడ్డి, డి.నం. 1-8-19, మెయిన్ రోడ్, ఆళ్ళగడ్డ – 518543.

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ :

దిగువ తెలిపిన వాటి యావత్తు.

1. Ms. జగత్ మిల్క్ డెయిరీ పేరున కలిగి ఉండి ఎ. 1.94 సెంట్ల విస్తీర్ణం కలిగి ఉండి ఆళ్ళగడ్డ, కందుకూరు రోడ్, ఇండోర్ స్టేడియం వెనుక సర్వే నెం. 66/1 వద్ద ఫ్యాక్టరీ భూమి. **ఆస్తి హద్దులు: తూర్పు:** కానాల సీతామహాలక్ష్మమ్మ భూమి **పడమర:** Ms. జగత్ బఫెలో పార్క్‌కి విక్రయించిన సర్వే నెం. 66/1 లోని భూమి, **ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** సర్వే నెం. 73లోని భూమా వీరనాగిరెడ్డికి విక్రయించిన భూమి.
రిజర్వు ధర: రూ. 374.00 (మూడు కోట్ల డెబ్బై నాలుగు లక్షల రూపాయలు రూపాయలు మాత్రమే) బయానా : 37,40,000/-. బిడ్ ఇంక్రిమెంట్: రూ. 3,50,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

2. లేట్ శోభానాగిరెడ్డి (శోభా నాగిరెడ్డి యొక్క న్యాయవారసులు: 1. బి.అఖిలప్రియ 2. బి.నాగ మౌనికారెడ్డి మరియు 3. బి.జగత్ విఖ్యాత్ రెడ్డి) పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ, కందుకూరు రోడ్, జగత్ బఫెలో ఫారం దగ్గర, సర్వే నెం. 75/3, విస్తీర్ణం : ఎ. 1.08 సెంట్లు & 75/1 విస్తీర్ణం : ఎ. 0.13 వద్ద గల ఎ. 1.08 సెంట్లు + ఎ. 0.13 సెంట్లు (ఎ. 1.21 సెంట్లు) విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ భూమి.
ఆస్తి హద్దులు: రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 580/1996, SRO ఆళ్ళగడ్డ ప్రకారం, డాక్యుమెంట్‌లో సరిహద్దులు పేర్కొనబడలేదు. అందులో పెద్ద చేను పూర్తి.
పి.ఎస్.మహబూబ్ బాషా నుండి పొంది. 26-10-2020 తేది గల న్యాయల నలహాలో రిజిస్టర్ సేల్ డీడ్‌లో ఎటువంటి సరిహద్దులు పేర్కొనబడలేదు.
19-03-2018 తేదీ గల జి.శివరామక్రిష్ణ నుండి పొందిన వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు పేర్కొనబడలేదు.
రిజర్వు ధర: రూ. 97.75 లక్షలు (తొంభై ఏడు లక్షల డెబ్బై అయిదు వేల రూపాయలు మాత్రమే) బయానా : 9,77,500/-, బిడ్ ఇంక్రిమెంట్ రూ. 95,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

3. భూమా లక్ష్మీదేవమ్మ 2. భూమా నారాయణమ్మ 3. భూమా శివలక్ష్మమ్మ 4. శీల పద్మావతమ్మ (లేట్ బి.వి.నాగిరెడ్డి & లేట్ శోభా నాగిరెడ్డి యొక్క న్యాయవారసులు) 5. భూమా అఖిల ప్రియ 6. భూమా నాగ మౌనికారెడ్డి 7. భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ, కందుకూరు రోడ్, డి.నం. 9-15-24, 170ఎ, 356/ఎ, 170/బి లో గల దానిపై 13351 చ.గ.ల విస్తీర్ణం గల "భవాని A/c" సినిమా థియేటర్ భవనం మరియు 84.55 సెంట్లు (4092.22 చ.గ.ల) విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ భూమి.
ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎద్దుల సరోజమ్మ భూమి మరియు ఆమెచే విడిచిపెట్టబడిన రోడ్, **పడమర:** ఎస్.లింగందిన్నె రోడ్, **ఉత్తరం:** కెనాల్ పరంబోకు సైట్ **దక్షిణం:** రాస్తా.
రిజర్వు ధర: రూ. 419.50 లక్షలు (నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) బయానా: 41,95,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ. 4,20,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

4. లేట్ భూమా నాగిరెడ్డి (భూమా నాగిరెడ్డి యొక్క న్యాయవారసులు 1.బి. అఖిల ప్రియ 2. బి.నాగ మౌనికా రెడ్డి, 3. బి.జగత్ విఖ్యాత్ రెడ్డి) పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ గ్రామంలోని గ్రామ పరిధిలో ఎ. 6.17 సెంట్ల విస్తీర్ణం గల సర్వే నెం. 73లోని సెమీ అర్బన్ నివాస సైట్.
ఆస్తి సరిహద్దులు: తూర్పు: కానాల సీతా మహాలక్ష్మమ్మ భూమి, **పడమర:** రాస్తా, **ఉత్తరం:** సర్వే నం. 66/1లోని భూమి **దక్షిణం:** వంక
రిజర్వు ధర: రూ. 316.00 లక్షలు (మూడు కోట్ల పదహారు లక్షల రూపాయలు మాత్రమే) బయానా: 31,60,000/-, బిడ్ ఇంక్రిమెంట్ రూ. 3,15,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

5. Ms. జగత్ బఫెలో ఫార్మ్ పేరున కలిగి ఉండి సర్వే నెం. 66/1-ఎ, 4.37 సెంట్లు, ఆళ్ళగడ్డ గ్రామంలో గ్రామ పరిధిలో సెమీ అర్బన్ నివాస భూమి.
ఆస్తి సరిహద్దులు: తూర్పు: Ms. జగత్ మిల్క్ డెయిరీకి విక్రయించిన సర్వే నం. 66/1లోని భూమి **పడమర:** పీర్ల మాన్యం భూమి & చిట్టెపు శకుంతల భూమి, **ఉత్తరం:** పీర్ల మాన్యం భూమి మరియు భూమా వీరనాగిరెడ్డి భూమి **దక్షిణం:** సర్వే నెం. 73లోని భూమి.
రిజర్వు ధర: రూ. 465.00 లక్షలు (నాలుగు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) బయానా: 46,50,000/-, బిడ్ ఇంక్రిమెంట్ రూ. 4,50,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

6. భూమా శివలక్ష్మమ్మ పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ టౌన్, SRBC కాలనీ, దగ్గర, NH-18 సర్వే నం. 574/1 & 574/2లో గల ఎ. 3.04 సెంట్ల విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ సైట్లు.
ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్ **పడమర:** అదే సర్వే నంబర్లలోని తనఖాపెట్టిన వ్యక్తి భూమి, **ఉత్తరం:** అదే సర్వే నంబర్లలోని తనఖాపెట్టిన వ్యక్తి భూమి **దక్షిణం:** ఆకుల రవీంద్ర బాబు మరియు ఇతరుల భూమి
రిజర్వు ధర: రూ. 424.00 లక్షలు (నాలుగు కోట్ల ఇరవై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) బయానా: 42,40,000/-, బిడ్ ఇంక్రిమెంట్ రూ. 4,20,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

7. భూమా శివలక్ష్మమ్మ పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ టౌన్ వద్ద గల సర్వే నెం. 574/1 & 574/2లో గల ఎ. 2.40 సెంట్ల విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ సైట్లు.
ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్ **పడమర:** గుంటలు (డిచెన్) **ఉత్తరం:** ఆకుల చిన్న శ్రీనివాసులు భూమి **దక్షిణం:** దరఖాస్తుదారు భూమి.
రిజర్వు ధర: రూ. 353.00 లక్షలు (మూడు కోట్ల యాభై మూడు లక్షల రూపాయలు మాత్రమే) బయానా: 35,30,000/-, బిడ్ ఇంక్రిమెంట్ రూ. 3,50,000/-.
IFSC CODE: UBIN0803791 A/C No. 037911100001680

బకాయి మొత్తం: రూ.12,69,09,255.83 (పన్నెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వేల రెండు వందల యాభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)

అక్నాలెడ్జ్‌మెంట్ తేదీ/ పత్రికా ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఏది ముందు అయితే ఆ తేది వరకు విడిపించుకునే హక్కు కలదు.

బయానా దాఖలుకు చివరి తేది 27.03.2023 సా.5.00 గం. వరకు

ఇ-వేలం తేది మరియు సమయం: 28.03.2023న, 15:00 గం. నుండి 16:00 గం. మధ్య. వేలం ముగింపు సమయం వేలం చివరి 10 నిమిషాలలోపు బిడ్ వేస్తే ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.com లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

(పైన తెలిపిన సదరు తేదీన ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు ఋణం యొక్క ఋణగ్రహీత/లు మరియు గ్యారంటార్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించబడును)

తేది: 22.02.2023
ప్రదేశం: నంద్యాల
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India — నంద్యాల బ్రాంచ్ (03791)
3-282, బైర్మాల్ స్ట్రీట్, నంద్యాల, కర్నూలు జిల్లా. ☎ 08514-242933
Email: ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు) (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.28 మార్చి 2023, మ॥ 03.00 గం॥ ల నుండి మ॥ 04.00 గం॥ ల వరకు విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు బకాయిపడిన మొత్తం (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు)లకు ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అకౌంట్ యొక్క పేరు, ఋణగ్రహీతలు, హామీదారులు మొ॥

అకౌంట్: మెస్సర్స్ నంది ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్, ఋణగ్రహీత: మెస్సర్స్ నంది ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్, ఫ్యాక్టరీ చిరునామా: సి1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నంద్యాల-518501. **రిజిస్టర్డ్ ఆఫీస్:** డోర్ నెం. 8-3-833/188, ప్లాట్ నెం.188, ఫస్ట్ ఫ్లోర్, ఫేజ్-II, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073, **డైరెక్టర్స్: శ్రీమతి యస్.సుజల, భర్త: నల్లల శ్రీధర్‌రెడ్డి,** ఇంటి నెం. 30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **శ్రీమతి యస్.అరవింద రాణి, భర్త: శ్రీ వేమూరి సురేష్ కుమార్ శాస్త్రి,** ఇంటి నెం. 30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **శ్రీమతి యస్.పార్వతి, భర్త: లేటు శ్రీ యస్‌పివి రెడ్డి,** ఇంటి నెం. 30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **హామీదారులు:శ్రీ నల్లల శ్రీధర్‌రెడ్డి, తండ్రి: శ్రీ యస్.వెంకటలక్ష్మి రెడ్డి,** ఇంటి నెం. 30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **శ్రీ కె యస్ ఫణి రామచరణ్, తండ్రి: శ్రీ క్రిష్ణం కృష్ణప్రసాద్,** ఇంటి నెం. 28-1604-1, నౌమాన్ నగర్, BSNL ఆఫీస్, నంద్యాల జిల్లా-518501

ఆస్తుల వివరములు	రిజర్వ్‌ధర/ధరావత్తు/ అకౌంట్ నెం/IFC
"ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" **ఆస్తి నెం-1:** నంద్యాల, నంద్యాల మునిసిపల్ లిమిట్స్, నూనేపల్లి గ్రామము, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొమ్మలసత్రం, యన్‌హెచ్-18, సర్వే నెం.563 పైకి నందు **మెస్సర్స్ నంది ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ పేరునగల** య॥ 0.72 సెం॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.F4 & F5 ఇండస్ట్రియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు :** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **పడమర :** ప్రభుత్వ ఆస్తి; **ఉత్తరం :** రోడ్డు; **దక్షిణం :** ప్లాట్ నెం.F3.	రిజర్వ్‌ధర : రూ.389.00 లక్షలు (అక్షరాల మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.38,90,000/- బిడ్ పెంపుదల : రూ.5,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం-2: నంద్యాల, నంద్యాల మునిసిపల్ లిమిట్స్, నూనేపల్లి గ్రామము, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సర్వే నెం.333, డోర్ నెం.30-660 నందు **శ్రీమతి నల్లల సుజల పేరునగల** 659.24 చ॥గ॥ విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ స్థలము మరియు షెడ్ నెం.F6 కు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు :** ఇండస్ట్రియల్ ఎస్టేట్ యొక్క ఇంటర్నల్ రోడ్డు; **పడమర :** ప్రైవేట్ స్థలములు; **ఉత్తరం :** షెడ్ నెం.F6; **దక్షిణం :** నల్లల సుజల యొక్క ప్లాట్.	రిజర్వ్‌ధర : రూ.71.60 లక్షలు (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.7,16,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680

చెల్లించవలసిన బకాయి : రూ.6,51,12,245.46/- (అక్షరాల ఆరు కోట్ల యాభై ఒక్క లక్షల పన్నెండు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27-03-2023 సా॥ 5.00 గం॥ల వరకు

విముక్తి హక్కు అక్నాలెడ్జ్‌మెంట్ / పేపర్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఉంటుంది

ఇ-వేలం యొక్క తేది మరియు సమయం : 28-03-2023 మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
వేలం చివరి 10 నిమిషాల్లో బిడ్ చేసిన ప్రతీసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ చేయబడిన లింక్, www.unionbankofindia.co.in మరియు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ : www.mstcecommerce.com ను చూడగలరు.
పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం గురించి ఋణగ్రహీత/లు మరియు సదరు లోన్ ఋణం యొక్క హామీదారుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 u/r 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది: 21.02.2023, ప్రదేశము: నంద్యాల — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India — నంద్యాల బ్రాంచ్ (03791)
3-282, బైర్మాల్ స్ట్రీట్, నంద్యాల, కర్నూలు జిల్లా. ☎ 08514-242933
Email: ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు) (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.28 మార్చి 2023, మ॥ 03.00 గం॥ ల నుండి మ॥ 04.00 గం॥ ల వరకు విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి పూర్వము ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు బకాయిపడిన మొత్తం (దిగువ టేబుల్‌లో పేర్కొనబడినది) వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణదాత(లు) / సహహామీదారు(లు) / హామీదారు(లు)లకు ఇందు మూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అకౌంట్ యొక్క పేరు, ఋణగ్రహీతలు, హామీదారులు మొ॥

ఋణగ్రహీత: 1) మెస్సర్స్ అనంత పివిసి పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున డైరెక్టర్స్ పేర్లు: శ్రీమతి యస్.సుజల & శ్రీమతి యస్.అరవిందరాణి, సర్వే నెం.26, యన్‌హెచ్-44, బెంగుళూరు రోడ్డు, హంపాపురం గ్రామము, రాప్తాడు మండలం, అనంతపురం జిల్లా-515721. **కార్పొరేట్ గ్యారంటార్: 1) మెస్సర్స్ సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున డైరెక్టర్స్ పేర్లు: శ్రీమతి యస్.పార్వతి & శ్రీమతి యస్.సుజల,** ప్లాట్ నెం.188, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073. **గ్యారంటార్స్: 1) శ్రీమతి యస్.సుజల, భర్త: శ్రీ నల్లల శ్రీధర్ రెడ్డి,** ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **2) శ్రీమతి యస్.అరవిందరాణి, భర్త: శ్రీ వేమూరి సురేష్‌కుమార్ శాస్త్రి,** ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **3) శ్రీ యస్.శ్రీధర్ రెడ్డి, తండ్రి: శ్రీ యస్.వి.లక్ష్మిరెడ్డి,** ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **4) శ్రీమతి యస్.పార్వతి, భర్త: శ్రీ యస్.పెద్ద ఎరికలరెడ్డి,** ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **5) శ్రీ యస్.వి.లక్ష్మిరెడ్డి, తండ్రి: శ్రీ యస్.బాలిరెడ్డి,** ఇంటి నెం.30-726/బి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **6) శ్రీ కె.వీరారెడ్డి, తండ్రి: శ్రీ కె.నారాయణరెడ్డి,** ఇంటి నెం.30-726, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501. **7) శ్రీమతి యస్.తులసి, భర్త: శ్రీ యస్.వి.లక్ష్మిరెడ్డి,** ఇంటి నెం.30-726/బి4-4, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు జిల్లా-518501.

ఆస్తుల వివరములు	రిజర్వ్‌ధర/ధరావత్తు/ అకౌంట్ నెం/IFC
ఆస్తి నెం.1: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం తాలూకా, రాప్తాడు మండలం, హంపాపురం గ్రామము. యన్‌హెచ్-44, సర్వే నెం.26/2 నందు **మెస్సర్స్ అనంత పివిసి పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 7-30 సెం॥ విస్తీర్ణము గల ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 36,732 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** తిమ్మప్ప యొక్క స్థలము; **పడమర :** యమ్.వెంకటప్ప & నాగప్ప యొక్క స్థలము; **ఉత్తరం :** తిమ్మప్ప యొక్క స్థలము; **దక్షిణం :** నేషనల్ హైవే 7 బైపాస్ రోడ్డు.	రిజర్వ్‌ధర : రూ.7,28,30,000/- (అక్షరాల ఏడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.72,83,000/- బిడ్ పెంపుదల : రూ.5,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.2: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం తాలూకా, రాప్తాడు మండలం, హంపాపురం గ్రామము, న్యూ నెం.26, ప్రస్తుత సర్వే నెం.26/3, పాత సర్వే నెం.26-4బి నందు **శ్రీ యస్.శ్రీధర్‌రెడ్డి పేరునగల** య॥ 1-00 సెం॥ విస్తీర్ణము గల ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 17,363 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** అదే సర్వే నెం.లో మోదుపల్లి నాగప్ప మరియు ఇతరుల యొక్క స్థలము; **పడమర :** బెంగుళూరు టు హైదరాబాద్ యన్‌హెచ్ 7 రోడ్డు; **ఉత్తరం :** మోనార్క్ పైప్స్ కం లిమిటెడ్ యొక్క స్థలము; **దక్షిణం :** అదే సర్వే నెం.లో వెంకటప్ప యొక్క స్థలము.	రిజర్వ్‌ధర : రూ.1,57,50,000/- (అక్షరాల ఒక కోటి యాభై ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.15,75,000/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.3: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, (ఎ.పి.), నంద్యాల టౌన్, నంద్యాల మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ లిమిట్స్, ఫట్టులనగర్ ఏరియా, స్ట్రీట్ నెం.30, డోర్ నెం.30/638ఎ & 30/638బి, సర్వే నెం.335 పైకి నందు **శ్రీమతి వేమూరి అరవిందరాణి, భర్త: శ్రీ వేమూరి సురేష్ కుమార్ శాస్త్రికి చెందిన** 981.95 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో 7101.00 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** రాస్తా; **పడమర :** స్టీల్ కంపెనీ యొక్క స్థలము; **ఉత్తరం :** అప్లికెంట్ యొక్క స్థలము; **దక్షిణం :** యస్.సుజల యొక్క స్థలము.	రిజర్వ్‌ధర : రూ.1,54,55,000/- (అక్షరాల ఒక కోటి యాభై నాలుగు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.15,45,500/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.4: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, బొమ్మలసత్రం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, డోర్ నెం.30/108, సర్వే నెం.563 నందు **శ్రీ కంపర్ల వీరారెడ్డి, తండ్రి: శ్రీ కె.నారాయణరెడ్డి** పేరునగల 1162.22 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.ఎఫ్2 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 2728 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని (1364 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్, 1364 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్) భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ప్రైవేట్ స్థలము; **పడమర :** ఎస్టేట్ రోడ్డు; **ఉత్తరం :** కర్నూలు-కడప రోడ్డు; **దక్షిణం :** షెడ్ నెం.ఎఫ్1.	రిజర్వ్‌ధర : రూ.2,45,80,000/- (అక్షరాల రెండు కోట్ల నలభై ఐదు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.24,58,000/- బిడ్ పెంపుదల : రూ.2,50,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.5: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ లిమిట్స్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, డోర్ నెం.30/651-ఎ, సర్వే నెం.333 పార్ట్ నందు **శ్రీ యస్.పి.వై.రెడ్డి యొక్క చట్టబద్ధవారసులు శ్రీమతి యస్.పార్వతి, శ్రీమతి యస్.సుజల & శ్రీమతి యస్.అరవిందరాణి** పేరునగల 975.45 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.బి16 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 4200 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.బి9; **పడమర :** ప్రైవేట్ స్థలము; **ఉత్తరం :** ప్రైవేట్ స్థలము; **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు.	రిజర్వ్‌ధర : రూ.1,48,18,000/- (అక్షరాల ఒక కోటి నలభై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.14,81,800/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.6: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ యొక్క మునిసిపల్ లిమిట్స్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సర్వే నెం.333 పార్ట్ నందు **మెస్సర్స్ ఎ.పి.పి.ఇండస్ట్రీస్ తరఫున యజమాని శ్రీమతి యస్.పార్వతి, భర్త: లేటు శ్రీ యస్.పి.వై.రెడ్డి** పేరునగల 4905.12 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.బి13, బి14 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 2100 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.బి11 & బి12; **పడమర :** ప్లాట్ నెం.సి2 & సి3; **ఉత్తరం :** ప్లాట్ నెం.బి15; **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు.	రిజర్వ్‌ధర : రూ.4,51,80,000/- (అక్షరాల నాలుగు కోట్ల యాభై ఒక్క లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.45,18,000/- బిడ్ పెంపుదల : రూ.5,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680
ఆస్తి నెం.7: "ఆస్తి నిర్మాణాత్మక స్వాధీనతలో ఉన్నది" కర్నూలు జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, మూలసాగరం ఏరియా, డోర్ నెం.30/726-బి4-4, సర్వే నెం.639/2 నందు **శ్రీ నల్లల వెంకట లక్ష్మి రెడ్డి, తండ్రి: శ్రీ బాలిరెడ్డి పేరునగల** 556.6 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.38 & 39 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో 2666 చ॥అ॥ (1333 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ & 1333 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్) ప్లింత్ ఏరియాలోని భవనమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **పడమర:** నన్నపురెడ్డి పార్వతమ్మ యొక్క ఇల్లు; **ఉత్తరం:** మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి యొక్క ఇల్లు; **దక్షిణం :** చిన్నారెడ్డి మరియు ఇతరుల యొక్క ఇల్లు.	రిజర్వ్‌ధర : రూ.1,73,00,000/- (అక్షరాల ఒక కోటి డెబ్బైమూడు లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.17,30,000/- బిడ్ పెంపుదల : రూ.2,00,000/- IFSC కోడ్ : UBIN0803791 అకౌంట్ నెం. : 037911100001680

చెల్లించవలసిన బకాయి : రూ.14,59,45,673.80/- (అక్షరాల పద్నాలుగు కోట్ల యాభై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల ఆరు వందల డెబ్బైమూడు రూపాయలు మరియు ఎనభై పైసలు మాత్రమే)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27-03-2023 సా॥ 5.00 గం॥ల వరకు

విముక్తి హక్కు అక్నాలెడ్జ్‌మెంట్ / పేపర్ ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వరకు ఉంటుంది

ఇ-వేలం యొక్క తేది మరియు సమయం : 28-03-2023 మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
వేలం చివరి 10 నిమిషాల్లో బిడ్ చేసిన ప్రతీసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ చేయబడిన లింక్, www.unionbankofindia.co.in మరియు ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ : www.mstcecommerce.com ను చూడగలరు.
పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం గురించి ఋణగ్రహీత/లు మరియు సదరు లోన్ ఋణం యొక్క హామీదారుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 u/r 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది: 22.02.2023, ప్రదేశము: నంద్యాల — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయండి

నంద్యాల: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష పథకం కింద జిల్లాలో చేపట్టిన రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష పథకం, రీసర్వే, గ్రౌండ్ ట్రూథింగ్, తదితర అంశాలపై కలెక్టర్‌లు, జేసీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ, సర్వే సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే బృందాల సంఖ్యను పెంచి, లక్ష్యాల మేరకు సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రౌండ్ ట్రూథింగ్ తరువాత వెక్టైజేషన్, విలేజ్ సర్వేయర్, వీఆర్‌ఓ లాగిన్‌లో డేటా ఎంట్రీ సకాలంలో చేయాలన్నారు. హద్దురాళ్లు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ పనులను పూర్తి చేయాలన్నారు.

పందుల దాడిలో మహిళకు గాయాలు


చికిత్స పొందుతున్న లక్ష్మి

కోసిగి: మండల కేంద్రమైన కోసిగిలో చింతలగేని లక్ష్మి అనే మహిళపై పందులు దాడి చేశాయి. గురువారం ఇంటి సమీపంలోని బహిర్భూమి ప్రదేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. తీవ్ర రక్తగాయాలు కావడంతో బాధితురాలిని కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఆదోనిలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోసిగి పోలీస్ స్టేషన్‌లో బాధిత మహిళ ఫిర్యాదు చేశారు.

కానిస్టేబుల్, హోంగార్డుపై కేసు నమోదు

బనగానపల్లెరూరల్: బనగానపల్లె పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్, హోంగార్డుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామిరెడ్డి గురువారం తెలిపారు. కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డి మద్యం సేవించి ఇంటి పక్కన నివాసం ఉంటున్న మిడుతూరు రమాదేవి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ తెలిపారు. అలాగే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రఫి మద్యం మత్తులో ఈ నెల 21వ తేదీ రాత్రి స్థానిక పెట్రోల్ బంకు సర్కిల్‌లో తోపుడు బండిపై చపాతి తిని డబ్బులు ఇవ్వక పోగా తోపుడు బండి, గుడ్లను ధ్వంసం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

అహోబిలేశుడి వైభవం చూద్దాం రారండి!

- రేపటి నుంచి ఓబులేశుడి బ్రహ్మోత్సవాలు
- ఎగువ, దిగువ క్షేత్రాల్లో రోజుకో వాహన సేవ
- నవనారసింహ క్షేత్రాల్లోనూ పూజలు
- భారీగా హాజరుకానున్న భక్తజనం

ఆళ్లగడ్డ: శ్రీమద్ అహోబిల బ్రహ్మోత్సవాలు అంటే స్వామిని కొలిచే ప్రతి ఇంటా పండుగే.. ప్రతి మనస్సుకు సంబరమే.. భక్తులేకాదు ముక్కోటి దేవతలు సైతం ఈ సంబరాల్లో పాలు పంచుకోనున్నారు. దేవతలంతా ఒక్కటై వచ్చి.. దీవెనలు అందించేందుకు ముహూర్తం సమీపించింది. ప్రకృతి ఒడిలో వెలిసిన అహోబిల క్షేత్రంలో ఈనెల 25 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఎగువ అహోబిలం క్షేత్రంలో శ్రీ జ్వాలా నరసింహస్వామి, దిగువలో శ్రీ ప్రహ్లాదవరద మూర్తులు కొలువై ఉన్నారు. ఎగువలో 25వ తేదీ నుంచి, దిగువలో 26వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ప్రపంచలో ఏ వైష్ణవ క్షేత్రంలో కూడా వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఒకే అలంకరణ, ఒకే వాహన సేవలు వరుసగా రెండు రోజులు కొనసాగించరు. అది ఒక అహోబిల క్షేత్రానికే ప్రత్యేకం. ముందు రోజు శ్రీ జ్వాలా నరసింహస్వామికి జరిగిన ఉత్సవం, అలంకరణ, వాహన సేవలు మరుసటి రోజు శ్రీ ప్రహ్లాదవరదస్వామికి నిర్వహించడం ఆనవాయితీ. ఎగువ, దిగువ దేవాలయంలో చుట్టు మహా భక్తులైన ఆల్వార్లు కొలువై ఉన్నారు. వీరికి ముఖ్య వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీ నరసింహస్వామితో పాటు ఈ మూర్తులకు పూజలు చేసుకుని భక్తులు పరమానందం పొందనున్నారు. ఎగువ, దిగువ క్షేత్రాలతో పాటు మాలోల, క్రోడా (వరాహ), కారంజ, భార్గవ, యోగానంద, ఛత్రవట, పావన క్షేత్రాలను భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించనున్నారు.

రూపం సింహం.. మనస్సు శాంతం

తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించేందుకు రాక్షస రాజైన హిరణ్యకశిపుడిని సంహరించేందుకు లక్ష్మీ నరసింహ స్వామి ఉక్కు స్తంభంలోంచి ఉద్భవించిన స్థలం అహోబిల పుణ్యక్షేత్రం. నరసింహ స్వామి ఉగ్ర రూపంలో హిరణ్యకశిపుడిని తన గోళ్లతో చీల్చి చంపినప్పుడు ఆయన బలాన్ని, శక్తిని దేవతలు 'అహోబలం' 'అహోబలం' కీర్తించడంతో ఈ స్థలం అహోబిలం అయింది. ఉగ్రనృసింహస్వామిని పరమశివుడు 'ఉగ్రం వీరం మహావిష్ణుం..'' అనే నృసింహ మంత్రం జపించి శాంతింపజేసి శాంత స్వరూపుడిని చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి



దిగువ అహోబిలం


ఉత్సవ మూర్తులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రహ్లాద వరదుడు

అందుకే దిగువ అహోబిలం కొలువైన స్వామిని శాంతమూర్తి ప్రహ్లాదవరదుడిగా కొలుస్తారు.

క్షేత్ర విశిష్టత..

వైష్ణవ సంప్రదాయాన్ని వ్యాప్తి చేసేందుకు 11వ శతాబ్దంలో రామానుజాచార్యులతో పాటు ప్రముఖ ఆళ్వారులు ఈ క్షేత్రాన్ని దర్శించారు. అన్నమాచార్యుడు ఈ స్వామిని దర్శించి కీర్తించారు. వీరేకాక వివిధ సామ్రాజ్యాలకు చెందిన చక్రవర్తులు, రాజులు, నవాబులు ఈ క్షేత్రాన్ని దర్శించినట్లు శాసనాలున్నాయి. కాకతీయ వంశంలో చివరి రాజైన ప్రతాపరుద్రుడు బంగారు ఉత్సవమూర్తులు, చెంచులక్ష్మి శిల్పాన్ని, అంతరాలయం, వెలుపలి మంటపాలు, ద్వారపాలకుల విగ్రహాలను నిర్మించడంతో పాటు ఉత్సవాల కోసం తగు నిధిని ఏర్పాటు చేశారు. ఈ దేవాలయం, ప్రాకారాలు నిర్మించటానికి అప్పట్లో 13 సంవత్సరాలు పట్టినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆది శంకరాచార్యులు పరకాయ ప్రవేశం చేసినప్పుడు తన చేతులు లేకుండా పోయినందున ఉగ్ర నరసింహస్వామిని కరాలవంబ స్తోత్రం (శ్రీమత్పయోనిధినికేతన చక్రపాణే..) జపించగా ఆయనకు తిరిగి చేతులు వచ్చాయి. ఈ సన్నివేశం అహోబిలంలో జరిగింది. ఎగువ అహోబిలంలో స్వామి జ్వాలా నరసింహుడై స్వయంభూగా అవతరించగా దిగువ అహోబిలంలో శ్రీ వేకంటేశ్వరస్వామి చేత ప్రతిష్ఠించబడి ప్రహ్లాదవరదుడిగా కొలువై కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్నారు.


ఉగ్రస్తంభం

దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు ఇలా..

- ఈనెల 26న ఉత్సవాలకు అంకురార్పణ
- 27న ధ్వజారోహణం, భేరి పూజ, రాత్రి సింహవానం
- 28న ఉదయం హంస వాహనం, రాత్రి సూర్యప్రభ వాహనం
- మార్చి 1న యోగా నృసింహ గరుడ విమానం, రాత్రి హనుమంత వాహనం
- 2న శేష వాహనం రాత్రి చంద్రప్రభ వాహనం
- 3న మోహినిఅలంకారం, రాత్రి శరభ వాహనం
- 4న వేణుగోపాల స్వామి అలంకారం, రాత్రి పొన్నచెట్టు వాహనం
- 5న గజ వాహనం, రాత్రి తిరుక్కల్యాణోత్సవం
- 6న కాళింగనర్ధనోత్సవం, రాత్రి అశ్వవాహనం
- 7న రథోత్సవం
- 8న చక్రస్నానం, ద్వాదశ ఆరాధనం, పుష్పయాగం, రాత్రి గరుడోత్సవం, ధ్వజావరోహణం
- 9న తీర్థవారి చక్రస్నానం (ఇవే వాహన సేవలు, అలంకారాలు, ఉత్సవాలు ఎగువ అహోబిల క్షేత్రంలో ఒక రోజు ముందు నిర్వహిస్తారు)

విపత్తుల నివారణపై ప్రత్యేక దృష్టి

కర్నూలు కల్చరల్/(హాస్పిటల్): రసాయన విపత్తుల (కెమికల్ డిజాస్టర్స్) నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కర్నూలు ఆర్‌డీవో హరి ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఐ.నారాయణరెడ్డి పేర్కొన్నారు. నగర శివారులోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఎల్‌పీజీ ఫిల్లింగ్ ప్లాంట్‌లో గురువారం అన్ని శాఖల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మాక్ ఎక్సర్‌సైజ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అవగాహన కార్యక్రమాలతో రసాయనిక ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చన్నారు. మాక్ ఎక్సర్‌సైజ్‌తో కెమికల్ డిజాస్టర్స్ జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సత్వరం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలుగుతుందన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ ఆధ్వర్యంలో ప్లాంట్‌లో మంటలు ఏర్పడినప్పుడు పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు తీసుకునే చర్యలను ప్రయోగాత్మకంగా చూపించారు. ప్లాంట్‌లో ప్రమాదం జరిగినప్పుడు ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలిలంచడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, గాయపడిన వారిని అంబులెన్స్‌లో తరలించడం, వైద్య శిబిరాల్లో వైద్య సేవలు అందించడం..తదితర అంశాలపై దాదాపు రెండు గంటల పాటు అవగాహన కల్పించారు. అలాగే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులకు వెంటనే ఎలాంటి ప్రాథమిక వైద్యం అందించాలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఆయా కార్యక్రమాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎం అనుపమ, డీఎఫ్‌ఓ అవినాష్ జయసింహ, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్, ఆర్టీవో రమేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, విద్యుత్ శాఖ ఈఈ రమేష్, డీఎంహెచ్‌వో రామగిడ్డయ్య, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. నరేంద్రనాథ్‌రెడ్డి, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ రాంజీ నాయక్, కల్లూరు తహసీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి



గ్యాస్ లీకేజీని, మంటలను అదుపులోకి తెస్తున్న ఫైర్ సిబ్బంది , క్షతగాత్రులను స్ట్రెచర్‌పై తెస్తున్న దృశ్యం

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి


మృతి చెందిన బాల వేణుగోపాలు

బేతంచెర్ల: హుసేనాపురం –తవిసి కొండ గ్రామాల మధ్యన ఉన్న మలుపుల్లో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఏఎస్‌ఐ లింగమయ్య తెలిపిన వివరాల మేరకు.. వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బాల వేణుగోపాలు తన భార్య వెంకటేశ్వరమ్మతో కలిసి గురువారం గూటుపల్లె పెద్ద రాజు స్వామి దర్గాలో బంధువుల మొక్కుబడి కార్యక్రమానికి హాజరయ్యాడు. అక్కడ నుంచి భార్య పుట్టినిల్లు అయిన పిక్కిలి వానిపల్లెకు బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వీరిని బేతంచెర్ల ఆసుపత్రికి తరలిస్తుండగా బాల వేణుగోపాలు మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కుమారుడి ఆరోగ్యంపై బెంగతో తల్లి ఆత్మహత్య


పద్మావతి (ఫైల్)

కర్నూలు: కుమారుడి ఆరోగ్యం కుదుటపడదని కలత చెందిన తల్లి పద్మావతి (26) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బేతంచెర్లకు చెందిన పద్మావతికి వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన వెంకటరమణతో 11 ఏళ్ల క్రితం పెళ్లి అయ్యింది. భర్త లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు వేణు కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఉపాధి నిమిత్తం స్వగ్రామం నుంచి కర్నూలుకు వచ్చి ఇందిరాగాంధీ కాలనీలో నివాసముంటున్నారు. భర్త మూడు రోజు క్రితం డ్యూటీకి వెళ్లాడు. గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పద్మావతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుమారుని ఆరోగ్యం కుదుటపడదని కలత చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

కోలుకోలేక యువకుడి మృతి


రాంబాబు (ఫైల్)

తుగ్గలి: ఆత్మహత్య చేసుకునేందుకు రైలు కింద పడి గాయాలతో బయట పడిన యువకుడు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. రామాపురానికి చెందిన దిమ్మగుడి దేవేంద్ర, అంజినమ్మల రెండో కుమారుడు రాంబాబు (25) గుత్తి మండలం బసినేపల్లి రైల్వేగేట్ సమీపంలో రైలు కింద పడి రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు యత్నించారు. గాయాలతో బయట పడిన రాంబాబును చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. బొలేరో జీపు పెట్టుకొని జీవనం సాగిస్తున్న రాంబాబుకు దానికి చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

యాళ్లూరు ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్లు

గోస్పాడు: యాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పునఃప్రారంభమైనట్లు సీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ రాజేష్ గురువారం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సౌకర్యాలు మెరుగుపర్చుతుందన్నారు. చాలా కాలంగా ఈ ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్లు నిలిచిపోగా గురువారం ఓ మహిళకు చేశామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ శకుంతమ్మ సహకారంతో ఆసుపత్రి ఆవరణలో రోగుల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేశామన్నారు.

'లయన్స్' సేవలు విస్తృతం


సమావేశంలో లయన్స్ ప్రతినిధులు

నంద్యాల(వ్యవసాయం): రాష్ట్ర వ్యాప్తంగా లయన్స్ సంస్థల సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి విజయకుమార్ రాజు పేర్కొన్నారు. స్థానిక ప్రైవేట్ హోటల్లో మాజీ గవర్నర్లతో రాష్ట్ర మల్టీపుల్ కౌన్సిల్ సమావేశాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఏడాదిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నైతిక విలువలు, మానవ సంబంధాలతో కూడిన విద్యను అందించడంలో భాగంగా ఉపాధ్యాయులకు దశల వారీగా శిక్షణను ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా ఆహారాన్ని ఉచితంగా అందించేందుకు వాహనాలు, కిచెన్‌లను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో సేవా కార్యక్రామాలు నిర్వహించేందుకు నిర్ణయాలు తీసుకన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ అనిల్ కుమార్ సేట్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, రామచంద్రప్రసాద్, నాగేశ్వర యాదవ్, ప్రసాద్, గౌతమ్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమికురాలిని బ్లాక్‌మెయిల్ చేశాడని హత్య!


కర్నూలు: ప్రేమికురాలి వీడియో చిత్రాలను తన సెల్‌ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుని బ్లాక్‌మెయిల్ చేశాడన్న కసితో స్నేహితుడు మురళీకృష్ణను (22) హత్య చేసిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కర్నూలు ఎర్రబురుజుకు చెందిన మురళీకృష్ణ శుభకార్యాలలో నిర్వహించే డెకరేషన్‌లో పనిచేస్తుంటాడు. బాలాజీ నగర్‌కు చెందిన ఎరుకలి దినేష్ స్నేహితుడు. ఇతడు డిగ్రీ చదువుతున్నాడు. దినేష్ సెల్‌ఫోన్‌లో ప్రేమికురాలితో కలసి ఉన్న వీడియోలను కొన్ని నెలల క్రితం మురళీకృష్ణ తన సెల్‌ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడని తెలుసుకుని స్నేహితుడు కిరణ్‌తో కలసి మురళీకృష్ణను హత్య చేయాలని దినేష్ పథకం పన్నాడు. జనవరి 25వ తేదీన పనిలో ఉన్న మురళీకృష్ణను కర్నూలు మండలం పంచలింగాల వద్దకు తీసుకువెళ్లి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం కత్తితో దాడి చేసి హత్య చేశారు. గోనెసంచిలో మూట కట్టి ఆటోలో తీసుకునివెళ్లి నన్నూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న హంద్రీనీవా కాలువలో పడేసి గుట్టుచప్పుడు కాకుండా వారివారి ఇళ్లకు చేరుకున్నారు. అయితే మురళీకృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు దినేష్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసి కాలువలో పడేసినట్లు నేరాన్ని అంగీకరించాడు. అయితే మురళీకృష్ణ మృతదేహం కోసం కుటుంబ సభ్యులు, పోలీసులు హంద్రీనీవాలో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం ఈ సంఘటన పోలీసు శాఖలో చర్చనీయాంశంగా ఉంది. ఈ విషయాన్ని పోలీసులు కూడా గోప్యంగా ఉంచారు.

శాస్త్రోక్తంగా గురుభక్తి ఉత్సవాలు

మంత్రాలయం: శ్రీరాఘవేంద్రస్వామి గురు భక్తి వైభవోత్సవాలు శాస్త్రోక్తంగా జరిగాయి. పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల నేతృత్వంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాఘవేంద్రులు, రామ, జయ, దిగ్విజయ రాములకు సంస్థాన పూజలు చేపట్టారు. రాత్రి యోగీంద్ర మంటపంలో రాఘవేంద్రుల అనుగ్రహ ప్రశస్తి అవార్డులు ప్రదానం చేశారు. కన్నడ సినీ నటుడు, రాజ్యసభ ఎంపీ జగ్గేష్ శివలింగప్ప, నటి కుమారి రచిత రామ్, బళ్లారికి చెందిన అష్టోత్తర సంఘ రాఘవేంద్ర, పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ట్రస్టుబోర్డు సభ్యుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అవార్డులు స్వీకరించారు. రాఘవేంద్రుల జ్ఞాపిక, ప్రశంసా పత్రం, విశేష మాలలతో పీఠాధిపతి వారిని సన్మానించారు. అలాగే బళ్లారికి చెందిన వేణుగోపాల ఆచార్ దాసవాణి ఎంతగానో అలరించింది. బెంగుళూరుకు చెందిన రాఘవేంద్ర సంగీత సేవ బృందం భరతనాట్యం ఆకట్టుకుంది. వేడుకలో మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, ధార్మిక సహాయక అధికారి బిందు మాధవ, ద్వారపాలక అనంతస్వామి, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ ఆచార్ పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం ధ్యేయం


మాట్లాడుతున్న రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ

కోవెలకుంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా కృషి చేస్తున్నారని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ పదవులతో పాటు అన్ని రకాల నామినేటెడ్, పార్టీ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలు బీసీలకు, నాలుగు ఓసీ, రెండు ఎస్సీ, ఒకటి ఎస్టీలకు కేటాయించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని సీఎం గౌరవిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతిపక్ష టీడీపీ అధినేత చంద్రబాబు ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు గోపిరెడ్డి వెంకట లక్ష్మమ్మ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ పేరా శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు చిక్కేపల్లి ప్రసాద రెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, గడ్డం వరప్రసాద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.